# అనుకోని అదృష్టం

—ఎస్.వి.ఆర్.ఎల్.ఎన్.వి. ప్రసాద్

"ఈరోజు అమ్మలేదు ఏదో పాలం పని మీద పట్టణం వెళ్ళింది నాలుగు రోజులుదాకా రాదు. మీరువస్తే నన్ను చూడమంది" సిగ్గుతో తలపు చాటున నక్కి నక్కి చూస్తు చెప్పుకు పోయింది. సుశీల

అంతావిన్న శేఖర్ కు భయం బిడియం ఆవరించింది. కదలలేక అక్కడే బొమ్మలాగా నిలబడి పోయాడు.

అట్లా నిలబడ్డారే, లోపలికిరండి లో పలకు నడుస్తు అంది సుశీల. నడవలేక నడవలేక వంటింటి వైపుకు నడిచాడు పిల్లిగా తలవంచుకొని

యిక్కడ కూర్చోండి పీట వేసింది సుశీల

తల వంచుకొని కంచం ముందుకు లాక్కొని కూర్చున్నాడు—

కొద్దిగా కూర వేయమంటారా? నేను చేస్తే నాన్నచాలా బాగుందని ఎతో మురిసిపోతారు కాని నాన్నలేరు. విచారంగా అంది! శేఖరుజాలిగా సుశీల వంక చూసి ఏం! మాట్లాడకుండా తల వంచుకొని కంచాన్ని ఖాళీ చేస్తున్నాడు.

అరే! సిగ్గు పడకండి. రోజువచ్చే వారేగా, ఈ రెండులడ్డులు తినండి ఈరోజు నా పుట్టినరోజు స్పెషల్ వద్దన్నకొద్ది వడ్డించింది. సుశీల లడ్లను

నామీద యింత ప్రేమా అనుకున్నాడు మనస్సులో తృప్తిగా లడ్లను తినిపాడు

★ ★ ★

శేఖరు ఒక నిరుపేద యింటికి లేక, లేక కలిగాడు. శేఖరు భూమిమీదపడిన నెలకే తండ్రిని దూరంచేసుకున్నాడు. తల్లి కాంతమ్మ శేఖరునికన్ను రెప్పల చిన్నమిన్నగా పెంచి పెద్దచేసింది శేఖరు స్కూల్ ఫైన్ పాస్ అయినాడు

ఒక రోజున......

బాబూ, యింకా నీ భారం మోయ లేనురా. ఏదయినా నావుద్యోగం చూసుకో బాబు యింకా ఎక్కువకాలం బ్రతకను బాబు శేఖరుతల నిమిరింది.

"అమ్మా! అట్లా మాట్లాడకమ్మ. నేను ఉద్యోగంచేసి ఆదుకుంటానమ్మా తల్లిని కౌగలించుకొని ఏడుస్తున్నాడు కాంతమ్మకొడుకు మాటలకునవ్వి" నా తండ్రీ, నాబాబె నీకుతల్లిఅంటే ఎంత ప్రేమబాబు అట్లాగానాయనా మరి ఏడ్వకు "కన్నీటినితుడిచి తనహృదయం లోనికి హత్తుకుంది. తల్లి కౌగిటనుండి విడి బయటకు నడిచాడు,

ఈ లేతవయస్సులో నీకు యింత కష్టమా బాబు అన్నట్లుగా చూసింది కాంతమ్మ పోతున్న కొడుకు వంక. శేఖరు తిరిగి, తిరిగి సాయంత్రం యింటికివచ్చాడు. యింటికిరాగానే తల్లి ఎవ్వరితోనో మాట్లాడటంచూసి వేరే గదిలోనుండి అంతా వింటున్నాడు.

సరేమ్మ అంతా మీయిష్టం, దీనికి మావాడు తప్పకుండా ఒప్పుకుంటాడు

ఏదో మాశక్తి కొలదిచేస్తాను. నాకు మటుకు ఎవ్వరున్నారు, ఒక్క కూతురుతప్ప, దేవుడు యింత యిచ్చాడు మావారు పోతు, పోతు ఒక బీదవిద్యార్థికి చదువు చెప్పించమనికోరారు. అయన ఆత్మ శాంతికోసం ఈపని చేస్తున్నాను మీరు కాదనరని నాకుతెలుసు. డబ్బువున్న వాళ్ళకు చదువుకొరత. చదువున్న వాళ్ళకు డబ్బుకొరత నవ్వి అందిఆమె

అదిమొదలుకొని శేఖర్ వాళ్ళకి యింట్లో ఒకఅతిథిగా మొదలుఅయినాడు. యిక జానికమ్మ భర్త. ఒక తాసీల్ దార్ గాచేసి రిటైర్డ్ అయినాడు ఆ దంపతులకు సుశీల ఒక ముద్దులబిడ్డ కూతురిని, భార్యనువిడవలేక విడిచాడు మూడు సంవత్సరాలక్రిందట. అప్పటి నుంచి జానికమ్మ ఆసంసారాన్ని నడుపుకొస్తోంది భర్త వదిలివెళ్ళిన పదిఎకరాలతో

★ ★ ★

ఏమండి. సుశీలగారు

తలవంచుకొని పోతున్న సుశీల పిలుపువిని తల పైకెత్తి ఓ... మీరా శేఖరుగారూ ఏమిట

అబ్బె ఏం లేదండి ఈరోజు నా ఫ్రెండ్ పుట్టినరోజట డిన్నర్ కురమ్మని పిలిచాడు. అందుకే ఈరోజు భోజనానికి రావటం పడదండి యిది చెప్పటానికే పిలిచాను

సరే మీయిష్టం, అమ్మలేదని అబద్ధం ఆడలేదుకదా?

అబ్బే లేదండి

సరే వెళ్ళిరండి

వస్తానని తలవూపి అక్కడనుండి జారుకున్నాడు

★ ★ ★

[తరువాయి 19వ పుటలో]

# అనుకోని అదృష్టం—

[5వ పుట నుండి]

ఏమ్మా సుశీల, ఈ నాలుగు రోజులు శేఖరు రాలేదాతల్లి అడిగింది జానికమ్మ

ఏమోనమ్మా ఫ్రెండ్ పుట్టినరోజు పార్టీయిస్తున్నాడని చెప్పి యింతవరకు రాలేదు. నాకు కాలేజీలోకూడా కనబడటంలేదు.

ఏమయినాడోపిచ్చిసన్యాసి ఒక్కటే సిగ్గు, అభిమానం ఈ నాలుగురోజుల నుంచి తిన్నాడో? లేదో?

సుశీలనవ్వి అంతా నీభయంగానమ్మ నీవు యింట్లోలేవని తెలిసివాళ్ళయింటిలోనేవుంటాడులే అంది కూతురు సుశీల

ఏమో ఎవరుచూశారు

నీమాటలతో ఏమిగాని— కాలేజీ టైం అయింది నేనుపోతున్నాను

కాలేజీలో కనపడితేఅడుగు క్యారేజి కూతురికి అందిస్తు అంది జానికమ్మ

దూరంగా శేఖర్ నుచూసి వడివడిగా నడిచి శేఖరును కలుసుకుంది—

అరే! ఎంతపనిచేశారండి— ఈ నాలుగురోజులు భోజనానికిరాలేదే?ఏమిటి యింతనీరసంగావున్నారు— ఈ నాలుగు రోజులు భోజనంచేయలేదా?

తిన్నానండి యింటిదగ్గర

మీకోసం అమ్మ ఎంతబాధపడింది— అనుకున్నారు— అయినా మీరు అబద్ధం. మాటలాడినా నేను తెలుసుకోలేనను కున్నారా— మీమొహం చెప్పటల్లా— అమ్మ మీకోసం తలవనిక్షణంలేదంటే నమ్మండి—

అదికాదండి— మిమ్మల్ని శ్రమపెట్టటందేనికని ఈ అబద్ధం చెప్పానండి— అయినా ఈ నాలుగురోజులు తినక పోయినా ఏమికాదులెండి— యిదినాకు అలవాటేనండి లేనినవ్వును పెదిమల మలపైకి తెచ్చుకున్నాడు.

సుశీల శేఖరువంక జాలిగాచూసి ఈ క్యారేజి తీసుకోండి,

వద్దండి నాకోసం మీరు......

ఏం పరవాలేదు— తీసుకోండి బలవంతంగా క్యారేజి అందించింది సుశీల— చేసేదిలేక తీసుకున్నాడు శేఖరు—

అట్లా చెప్పినమాటవినాలి, తెలిసిందా ఏస్తాను— మరి— నవ్వి క్లాసుకు జారుకుందిసుశీల— ఆశ్చర్యంగా సుశీల వైపు చూస్తుండిపోయాడు శేఖర్.

★ ★ ★

పిల్లిలా అడుగులువేస్తూ వస్తున్న శేఖరునిచూసి ఏం! బాబు— మీ స్నేహితుడు— ఈ నాలుగురోజులు ఘనంగా చేశాడా? అనిఅడిగింది జానికమ్మ—

శేఖరు ఏమి మాటలాడకుండాతల వంచుకొని నుంచున్నాడు—

ఎందుకునాయినా అబద్ధం ఆడావు తప్పుకదు బాబు—

అదికాదండి— అమ్మాయికి ఎందుకులెండిశ్రమఅని యింటిదగ్గర భోజనం చేశానండి—

అబద్ధం నీవుయింటిదగ్గర తినలేదు— మీ అమ్మమీద వట్టువేసిచెప్పు నాయినా—

తినలేదండి— ఆకలేసినప్పుడల్లా పంపునీళ్ళుత్రాగానండి— అయినా అదినాకు అలవాటేనండి— తలవంచుకొని శేఖరు అన్నమాటలువిన్న జానికమ్మకు తెలియకుండానే ఆమె కళ్ళనుండి కన్నీరు భూమిమీద జర జర రాలాయి.

లేబాబు భోజనం చేదువుగాని— నీకోసం ఎదురుచూస్తున్నాను— యింకా ఎప్పుడు అబద్ధంచెప్పకుబాబు— తెలిసిందా— అనేసి వంటింటివైపు నడిచింది— శేఖరు ఆమెను అనుసరించాడు—

★ ★ ★

సంవత్సరాలు దొర్లిపోయినాయి శేఖరు బి.ఏ. ఫైనల్ ఇయర్ పరీక్షలు వ్రాశాడు—

రండి శేఖరుగారు— పరీక్షలు ఎలా వ్రాశారు—

బాగానేవ్రాశానండి వస్తుక్లాసు రావచ్చు సుశీలదగ్గర చతికిలబడుతూ అయినా మీరు వంటరిగా యిక్కడ ఏమి చేస్తున్నారు— ఎవ్వరయినా ఫ్రెండ్ రావాలా?అడిగాడు

ఏం! లేదు— మీకోసమే ఎదురు చూస్తున్నాను— నవ్విఅంది సుశీల ప్రవర్తన అర్ధంకాక ఒకసారి సుశీల ముఖంవైపు చూసి తల వంచుకున్నాడు—

మీరుచాలా మారారుసుమా చూస్తున్నానుగా పూర్వంలా సిగ్గు బిడియం మాయమయినాయి. అందరితో ఫ్రీగా మాటలాడుతున్నారు—

నవ్వి వూరకున్నాడు శేఖరు—

యిద్దరిమధ్య విశ్రాంతి నిలిచింది—

ధాతుపుష్టి

కలిగించి, శీఘ్రస్కలనం, మూత్రంలోను, నిద్రలోను వీర్యంపోవుటఆపి మంచి ఆనందం కలిగించుటకుమకర ధ్వజం కలిసినమాత్రలు —పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులకు రూ. 12లు

పైకం పంపాలి.

డాక్టర్ రత్నం&సన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు,

అఫ్జంపూరా మార్కెట్ వద్ద,

హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్.

మీరు ఎవరెవరి నవలలు చదువుతారు— శేఖరుగారు— అడిగింది సుశీల పలకరించాలని వుద్దేశంతో—

నేనా?

ఏమిటి? ఆశ్చర్యంగా అడుగుతున్నారు— అవును మీరే మీరు అసలు నవలలు చదవరా అడిగేది మిమ్మల్నే

అసలు చెప్పాలంటె నాకు నవలలు చదవాలని వుండేదికాదండి— ఈమధ్య మన నిర్మాతలు నవలలుమీదపడి, సినిమాలు తీస్తుంటే, మన నవలల్లో గొప్ప ఏమిటో అని చదవడం మొదలుపెట్టాను— చూడండి కొన్నినవలలు చదువుతుంటే అచ్చం, సినిమాలాగా కళ్ళకు కట్టినట్లు వుంటుందంటే నమ్మండి— కొత్తగా మాటలు వచ్చిన వాడిలా చెప్పుకుపోతున్నాడు శేఖరు—

శేఖరును చూసి నవ్వింది సుశీల—

ఏం! ఎందుకు నవ్వుతున్నారు—

ఏం! లేదు నవ్వువచ్చింది నవ్వాను—

నేను చెప్పింది, అబద్ధం అంటారా? అమాయకంగా మొఖంపెట్టాడు—

కాదండి, మీరు చెప్పింది నిజం—నాకు అట్లాగే అనిపిస్తోంది— యిద్దరు నిచ్చి కబుర్లలో మునిగిపోయారు—

అబ్బ కబుర్లతో చాలా టైం గడిచిపోయింది— అమ్మ నా కోసం, ఎదురు చూస్తుంటుంది—మరియిక వెళ్ళదామా లేచాడు శేఖరు—

పాపం! చిన్నపిల్లవాడయ్యే—దిగులు పడుతుంది— తొందరగా వెళ్ళండి—లేట్ అయితే మిమ్మల్ని వెతుక్కుంటూ యిక్కడివస్తుంది— లేస్తు అంది సుశీల శేఖరువంక చూస్తూ— శేఖరునవ్వి ముందుకు నడిచాడు— సుశీల శేఖరు వేసిన అడుగుల్లో అడుగులు వేస్తూ నడుస్తోంది

★ ★ ★

ఏమండి నేను బి ఏ ఫస్టు క్లాసులో ప్యాస్ అయినానండి—

మంచిదినాయనా శ్రద్ధగా చదువుకున్నావు ప్యాస్ అయినావు—

అంతా మీ చలవండి, మీరునన్ను ఆదరించకపోతే యింతదాకా వచ్చేవాడిని కాదండి— మీసహాయం ఈ జన్మలో మరిచిపోలేనండి— మీ ఋణం ఎట్లా తీర్చుకోవాలో......

బాబు ఏమిటినీమాటలు ఎందుకు అంతపెద్దమాటలు మాట్లాడతావు యిందులో ఋణం ఏముందిబాబు— చూడు బాబు— నేనుచేసిన ఈ సహాయానికి నీవు కూడా నాకు ఓ సహాయం చేసిపెట్టాలి బాబు— నేనా ముసలిదాన్ని— ఎప్పుడు రాలిపోతానో నాకే తెలియదు బాబు— నేనుపోయిన తరువాత, నా సుశీల వంటరిది గాకూడదు బాబు— సుశీలకు ఈడు, జోడు, చదువుకు అన్ని సరిపోయినవాడివినీవు— నామాట కాదనక సుశీలను పెళ్ళిచేసుకో బాబు— దీనివలన నా ఋణం తీర్చినవాడివి అవుతావు బాబు— యిందుకు మీ తల్లిగారుకూడా వప్పుకున్నారు నాయనా— అని జానికమ్మగారు సుశీలచేతిని, శేఖరు చేతినికలిపింది—

"అనుకోని అదృష్టం" తనకు కలిగినందుకు నమ్మలేకపోయాడు శేఖర్, చిలిపిగా సుశీలను చూస్తుండిపోయాడు. ★




## ప్రతిభావంతుడు మంత్రి ప్రభాకరరెడ్డి

—నిష్మల అర్జునగౌడు

అభ్యుదయరాష్ట్రవాది
ఆంధ్రదేశ నాయకమణి!
రాష్ట్ర "రవాణా" శాఖా
మంత్రివర్యులయ్యమనకు
కోహెడ గ్రామమ్ములోని
కందళ వంశాబ్ధిలోన
రెడ్డివారి కులదీపిక
రెడ్డి ప్రభాకరుడు బుట్టె
సమనవయ గుణస్నేహశీలి
చక్కటి వాగ్ధాటివక్త
చురుకైన రాజనీతి
చిందులు త్రొక్కెటి రెడ్డి
బీదసాద ప్రజలకు మేటి—
పేదబాల విద్యార్థుల
సేవ జేసినట్టి మేటి
సంఘసేవ నైపుణ్యుడు
సహకార సంఘాలకు
సంఘధ్యక్షుడు—ఘనుడు
సన్నకారు రైతులకు
వెన్నెముకను బోలువాడు
సమైక్య వాణికొరకు
సారథియై పోరినట్టి
విశాలహృదయుండు
విడనరాని మిత్రుండు
ఆంధ్ర రాజకీయాలలో
అరితేరినటువంటి
పి. వి. నరసింహారావు
ప్రియమిత్రులు వీరు
మంచిమనసు గలవాడు
మధురమైన వాక్కువాడు
మనమంత మరువలేని
మనసిచ్చిన నాయకుండు
విజయము విజయముమీకు
వీర ప్రభాకర రెడ్డి
జనతసేవ జేయునట్టి
కె. ప్రభాకర రెడ్డి ★